క్లుప్తంగా

సీఎం వైఎస్ జగన్‌కు ప్రత్యేక ధన్యవాదాలు

మార్కాపురం: దళిత క్రిస్టియన్లను ఎస్సీల్లో చేర్చేలా అసెంబ్లీ తీర్మానం చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు మాలమహానాడు డివిజన్ అధ్యక్షుడు యం.సంజీవగిరి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పాదయాత్రలో ఇచ్చిన హామీని నెరవేర్చిన సీఎంను మర్చిపోమన్నారు.

500 మందికి అన్నదానం



అన్నదానం చేస్తున్న రెహమాన్

మార్కాపురం: రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని హెచ్ఎస్‌జీడీపీఈ సేవా సంస్థ ఆధ్వర్యంలో సంస్థ చైర్మన్, సీనియర్ ఇంగ్లిష్ లెక్చరర్ పల్నాటి రెహమాన్ రాత్రి పీఎస్ కాలనీలో 500 మందికి అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో దానధర్మాలు, అన్నదానాలు చేయడం అదృష్టమన్నారు. దేవుని దృష్టిలో అందరూ సమానమన్నారు. తోటివారి పట్ల ప్రేమ, దయ, కరుణ, చూపాలన్నారు. ఖచ్చితమైన నియమాలు పాటిస్తూ ఉపవాసాలు ఉండే పవిత్ర నెల రంజాన్ మాసం అన్నారు. ట్రస్ట్ ద్వారా భవిష్యత్తులో కూడా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.

అగ్నిప్రమాద బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందిస్తున్న ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి

మార్కాపురం: పట్టణంలోని ఎస్సీ, బీసీ కాలనీలో నివాసం ఉండే శ్రీరాంమద్దయ్య, రమణమ్మల గృహం గ్యాస్ లీకై దగ్ధమైంది. చిట్టువెంట్రుకలు సేకరిస్తూ జీవనం సాగిస్తున్న మద్దయ్య కుటుంబానికి రూ.25 వేల ఆర్థిక సహాయాన్ని శనివారం సాయంత్రం తన క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి అందించారు. బాధితులు పడుతున్న ఇబ్బందిని వార్డు ఇన్‌చార్జ్ ఉత్తమ్ కుమార్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి ఆయన ద్వారా ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ బాలమురళీకృష్ణ, వైస్ చైర్మెన్ షేక్ ఇస్మాయిల్, కౌన్సిలర్ కరీముల్లా, ఏఎంసీ డైరెక్టర్ బుదాల సతీష్, సచివాలయ కన్వీనర్లు సీహెచ్ వెంకటరెడ్డి, సురేష్ పాల్గొన్నారు.

జగనన్న ఇళ్ల నిర్మాణంపై ప్రత్యేక దృష్టి



మాట్లాడుతున్న ఈడీ పేరయ్య, చైర్మన్ కృష్ణ తదితరులు

మార్కాపురం టౌన్: జగనన్న ఇళ్ల నిర్మాణంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ పేరయ్య చెప్పారు. మున్సిపల్ కౌన్సిల్ హాల్లో శనివారం జగనన్న ఇళ్ల నిర్మాణం పై సమీక్ష నిర్వహించారు. లబ్ధిదారులు ఎవరైనా ఇంటి నిర్మాణం చేపట్టేందుకు ఇబ్బందిగా ఉంటే అలాంటి వారిని గుర్తించి లేబర్ ఏజెన్సీల ద్వారా కాంట్రాక్ట్ ఇచ్చి కట్టిస్తామన్నారు. మ్యాన్ పవర్ ఏజెన్సీలు, మేస్త్రీలు, లేబర్ కాంట్రాక్టర్లు ఈ నెల 29 లోపు టెండర్ దాఖలు చేయాలని, వచ్చే నెల 1న బిడ్లు ఓపెన్ చేస్తామని, ఏప్రిల్ 6న ఏజెన్సీల ఖరారు చేస్తామని ఆసక్తి ఉన్న వారు దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. మున్సిపల్ చైర్మన్ కృష్ణ మాట్లాడుతూ ప్రతి ఒక్క లబ్ధిదారుడు ఇంటి నిర్మాణం చేపట్టాలని తెలిపారు. ఏ ఒక్కరూ ఇల్లు లేదని బాధపడకూడదనే ఉద్దేశంతో జగనన్న అర్హులైన ప్రతి ఒక్కరికీ ఉచితంగా ఇంటి స్థలంతో పాటు ఇంటి నిర్మాణానికి కూడా సాయం చేస్తున్నారన్నారు. సమావేశంలో ఈఈ వెంకటస్వామి, డీఈ పవన్‌కుమార్, కమిషనర్ గిరికుమార్ తదితరులు పాల్గొన్నారు.

డీజీఆర్ వైద్యశాలలో ఉచిత ఆపరేషన్లు

గిద్దలూరు రూరల్: ఆరోగ్య శ్రీ ద్వారా డీజీఆర్ వైద్యశాలలో వరిబీజం, ఫైల్స్, బీజాల్లోని నరాలు ఉబ్బడం వంటి వాటి వ్యాధులను పరీక్షించి ఆదివారం ఉచితంగా ఆపరేషన్లు చేయనున్నట్లు డాక్టర్ హరినాథరెడ్డి తెలిపారు. ఈ మేరకు ఆయన శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు.

విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానం పెంచుకోవాలి

తాళ్లూరు: విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానం పెంచుకోవాలని వక్తలు అన్నారు. బొద్దికూరపాడు ఏపీ స్కూల్లో శనివారం వైజ్ఞానిక ప్రదర్శన, వైద్యశిబిరం నిర్వహించారు. డాక్టర్ సుధాకర్, స్టీవెన్‌లు వైద్య పరీక్షలు చేశారు.

ఆసరా నగదును వినియోగించుకోవాలి



సీఎం ప్రసంగాన్ని వీక్షిస్తున్న గ్రూపు సభ్యులు



మాట్లాడుతన్న వసుంధరాదేవి



మాట్లాడుతున్న ఎంపీడీఓ చెన్నకేశవరెడ్డి



సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్న బ్రహ్మారెడ్డి, అధికారులు

పుల్లలచెరువు: మండలంలోని 408 గ్రూపులకు ఆసరా లబ్ధి చేకూరిందని ఏపీఎం వెంకటయ్య తెలిపారు. ఆయన శనివారం మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభించిన ఆసరా పథకంలో మండలంలో 408 గ్రూపులకు 2 కోట్ల మూడు లక్షల నగదు లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేశారని పేర్కొన్నారు. డీఆర్‌డీఏ సిబ్బంది పాల్గొన్నారు.

వైఎస్సార్ ఆసరా పంపిణీ సభ ఏర్పాట్ల పరిశీలన

ముండ్లమూరు: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రుణమాఫీ కార్యక్రమంలో భాగంగా మూడో విడత వైఎస్సార్ ఆసరా నగదును జమ చేసేందుకు అవసరమైన ఏర్పాట్లను వైఎస్సార్ సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సుంకర బ్రహ్మారెడ్డి అధికారులతో కలిసి శనివారం పరిశీలించారు. స్థానిక హైస్కూల్లో ఈ నెల 27వ తేదీన దర్శి ఎమ్మెల్యే డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్ వైఎస్సార్ ఆసరాను ప్రారంభించనున్నారు. నియోజకవర్గ పరిధిలోని దర్శి, తాళ్లూరు, ముండ్లమూరు మండలాల పరిదిలోని సంఘాలకు వైఎస్సార్ ఆసరా నగదు 27న జమ చేయనున్నారు. అందుకోసం సంఘాల మహిళలో సభ ఏర్పాటు చేసేందుకు వైఎస్సార్ క్రాంతి పథం దర్శి క్లస్టర్ ఏరియా కో ఆర్డినేటర్, సిబ్బందితో కలిసి సభా ఏర్పాట్ల కోసం స్థలాన్ని పరిశీలించారు. హెచ్ఎం సుజాతతో మాట్లాడి అనుమతి తీసుకున్నారు. సోమవారం నాడు ఆయా మండలాలకు చెందిన మహిళల ఖాతాల్లో రుణమాఫీ నగదును జమ చేస్తారు. ఏపీఎంలు విజయకుమారి, హనుమంతరావు, సిబ్బంది పాల్గొన్నారు.

ముండ్లమూరు: ప్రభుత్వం మంజూరు చేసిన వైఎస్సార్ ఆసరా నగదుతో మహిళలు జీవనోపాధులు మెరుగు పరుచుకునేలా చూడాలని దర్శి క్లస్టర్ ఏరియా కో ఆర్డినేటర్ వసుంధరా దేవి సూచించారు. స్థానిక వైఎస్సార్ క్రాంతి పథం కార్యాలయంలో శనివారం వీఓఏల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని 1002 సంఘాలకు ఏడు కోట్ల రెండు లక్షలు రూపాయలు మంజూరైనందున సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు. ఎస్సీ, ఎస్టీలకు గేదెల కొనుగోలుకు అవకాశం ఉన్నందున వారికి అవగాహన కల్పించాలన్నారు. ఈ నెల 27న జరిగే వైఎస్సార్ ఆసరా సభను జయప్రదం చేయాలని సూచించారు. కార్యక్రమానికి దర్శి ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ హాజరవుతున్నట్లు తెలిపారు. సమావేశంలో ఏపీఎంలు హనుమంతరావు, విజయకుమారి, మండల సమాఖ్య అధ్యక్షురాలు తిరుపతమ్మ పాల్గొన్నారు.

977 గ్రూపులకు లబ్ధి

బేస్తవారిపేట: మండలంలోని 977 డ్వాక్రా గ్రూపుల్లోని 9784 మంది మహిళలకు రూ.5.66 కోట్లు మూడో విడత వైఎస్సార్ ఆసరా పథకంలో లబ్ధి చేకూరినట్లు ఎంపీడీఓ ఎస్.చెన్నకేశవరెడ్డి తెలిపారు. బేస్తవారిపేట ఆర్‌బీకేలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వైఎస్సార్ ఆసరా లైవ్ ప్రోగ్రాంలో పాల్గొన్నారు. మూడు విడతల్లో ఇప్పటి వరకు రూ.16.98 కోట్లు ప్రభుత్వం మంజూరు చేసినట్లు వివరించారు. వెలుగు ఏపీఎం రఘునాథబాబు, మండల ఉపాధ్యక్షుడు డి. ఖాజామీయా, ఎంపీటీసీ సభ్యురాలు దగ్గుపాటి నాగమణి, సీసీలు రంగనాయకులు, గ్రూపు మహిళలు, లీడర్లు పాల్గొన్నారు.

ఎన్‌ఎంఎంఎస్‌లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు



విద్యార్థి, తల్లిదండ్రులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

గిద్దలూరు రూరల్: నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్‌నకు పట్టణంలోని యాదవ బజారు ఎంపీయూపీ స్కూల్లో 8వ తరగతి చదువుతున్న ఫరూక్ అనే విద్యార్థి ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయురాలు రేష్మా తెలిపారు. ఈ సందర్భంగా ఆ విద్యార్థితో పాటు తల్లిదండ్రులను శనివారం ప్రత్యేకంగా అభినందించారు. మంచి మార్కులు సాధించి ఎంపీయూపీ స్కూల్‌కు మంచి గుర్తింపు తీసుకొచ్చారని పేర్కొన్నారు. స్కాలర్ షిప్ 9వ తరగతి నుంచి ఇంటర్మీడియెట్ వరకు నెలకు రూ.వెయ్యి ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఉపాధ్యాయులు రంగస్వామి, కోటయ్య, శ్రీనివాసులు పాల్గొన్నారు.

దర్శి: పొతకమూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థిని నాగపవిత్ర ఎన్ఎంఎంఎస్ పరీక్షల్లో విజయం సాధించింది. అందుకు విద్యార్థినికి శనివారం అభినందన సభ నిర్వహించి ప్రధానోపాధ్యాయులు వైఎస్సారేకే ప్రసాద్ రూ.2116 ప్రోత్సాహక నగదు బహుమతి అందజేశారు. శిక్షణ ఇచ్చిన గువ్వల బాలకృష్ణారెడ్డిని ఘనంగా సత్కరించారు. ఉపాధ్యాయులు హనుమంతరెడ్డి, తిరుపాల్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

ముండ్లమూరు: స్థానిక ఆదర్శ పాఠశాలలో నేషనల్ మీన్స్ మెరిట్ కమ్ స్కాలర్‌షిప్‌కు ఎంపికైన విద్యార్థులను ప్రిన్సిపాల్ కె.పూర్ణచంద్రరావు, ఉపాధ్యాయులు అభినందించారు. ఇటీవల నిర్వహించిన మెరిట్ స్కాలర్‌షిప్ పరీక్షలో ఆరుగురు అర్హత సాధించారు. ఎనిమిదో తరగతి చదువున్న శరణ్య, కిశోర్, బాలకృష్ణ, వెంకటసూర్య, శ్రీనందన్, విజయ్‌నాయక్‌లు ఎంపిక కావడంతో వారిని అభినందించారు. ఉపాధ్యాయులు సాధు వెంకటేశ్వరరెడ్డి, జానకీరామయ్య, తులసి, శ్రీవిద్య పాల్గొన్నారు.

కొమరోలు: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న ఇద్దరు విద్యార్థులు నేషనల్ మీన్స్ మెరిట్ స్కాలర్‌షిప్‌కు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసకుమార్ తెలిపారు. ఈ నెల 4వ తేదీన ఎన్ఎంఎంఎస్ పరీక్ష నిర్వహించగా పాఠశాల నుంచి 8వ తరగతి విద్యార్థులు ఇద్దరు ఎంపికయ్యారు. పి.వెంకటసాయి, జె.వైష్ణవిలను ఉపాధ్యాయులు అభినందించారు.

నేడు కంటి వైద్య పరీక్షలు

గిద్దలూరు రూరల్: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కామూరి రమణారెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని కాశినాయననగర్ సాయిటెక్నో స్కూల్ ఆవరణలో ఆదివారం కంటి వైద్య పరీక్షలు చేయనున్నట్లు నిర్వాహకులు కామూరి శ్రీనివాసరెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం అవసరమైన వారికి ఉచితంగా శస్త్ర చికిత్స చేయించే విధంగా ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

టీచ్ టూల్‌తో నైపుణ్యాభివృద్ధి

కంభం: బోధన అభ్యసనాలు మెరుగు పర్చేందుకు ప్రభుత్వం టీచ్ టూల్ కార్యక్రమం ప్రవేశ పెట్టిందని సీఆర్పీ రవీంద్రనాయక్ అన్నారు. శనివారం స్థానిక ఎలక్ట్రికల్ కాలనీలోని శ్రీనివాస ఎయిడెడ్ ప్రాథమికోన్నత పాఠశాలలో టీచ్ టూల్‌తో తరగతి గది పరిశీలన కార్యక్రమం నిర్వహించారు. ప్రపంచ బ్యాంక్ సౌజన్యంతో అంకురార్పణ చేయబడిన టీచర్ టూల్ కార్యక్రమం తరగతి సంస్కృతిని అవగతం చేసుకుంటూ సామాజిక, భావోద్వేగ నైపుణ్యాలు అంచనా వేసి ఉపాధ్యాయ లక్ష్యాలకు చేయూతనిచ్చే సాధనంగా అభివర్ణించవచ్చని పేర్కొన్నారు. నిర్దేశిత సమయంలో తరగతి గదిలోని వాస్తవ దృశ్యస్థితి ఆధారంగా పర్యవేక్షణ, పరిశీలిన స్థితిని అంచనా వేసి నమోదు చేస్తారన్నారు.

ఆలయాభివృద్ధికి కృషి చేయడం అభినందనీయం



గదుల సముదాయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్

తాళ్లూరు: జిల్లాలో ప్రసిద్ధి చెందిన గుంటి గంగా భవాని ఆలయ అభివృద్ధికి కృషి చేయడం అభినందనీయమని ఎమ్మెల్యే డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్ అన్నారు. గుంటి గంగా భవాని ఆలయ సమీపంలో రూ.32 లక్షల వ్యయంతో దాతల సహకారంతో ఆరు వసతి గదుల నిర్మించారు. ఒక గది నిర్మాణానికి భారీ మొత్తంలో దానం చేసిన వైఎస్సార్ సీపీ నాయకుడు, హ్యాట్రిక్ ఏఎంసీ చైర్మన్ మారం వెంకటరెడ్డితో కలిసి ఎమ్మెల్యే మద్దిశెట్టి గదులను ప్రారంభించారు. ఆలయ అభివృద్ధి కోసం నిత్యం కృషి చేస్తున్న చైర్మన్ కటకంశెట్టి శ్రీనివాసరావు, సిబ్బందిని ఎమ్మెల్యే అభినందించారు. ఇక్కడే ఉండి నిద్రించి మొక్కులు తీర్చుకోవాలనుకునే భక్తుల అవసరాల కోసం నూతన వసతి గృహాలు ఉపయోగపడతాయని చెప్పారు. ముందుగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. వచ్చే నెల 8న నిర్వహించనున్న గుంటి గంగా భవాని తిరునాళ్ల వాల్ పోస్టర్‌ను ఎమ్మెల్యే డాక్టర్ మద్దిశెట్టి ఆవిష్కరించారు. వైఎస్సార్ సీపీ తాళ్లూరు మండల ఇన్‌చార్జి మద్దిశెట్టి రవీంద్ర, ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, జెడ్పీటీసీ మారం వెంకటరెడ్డి, వైస్ ఎంపీపీలు ఐ.వెంకటేశ్వరరెడ్డి, ఎంఎస్పీ నాగార్జునరెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్‌లు మారం వెంకారెడ్డి, ఐ.వేణుగోపాల్‌రెడ్డి, జెసీఎస్ కన్వీనర్ యాడిక శ్రీనివాసరెడ్డి, పార్టీ కార్యదర్శి యాడిక యలమందారెడ్డి, సొసైటీ చైర్మన్‌లు మంచాల వలసారెడ్డి, శనివారపు శ్రీనివాసరెడ్డి, సొసైటీ మాజీ అధ్యక్షుడు పులి ప్రసాద్‌రెడ్డి, కో ఆప్షన్‌మెంబర్ కరిముల్లా, సర్పంచిలు చిమటా సుబ్బారావు, మేకల చార్లెస్ సర్జన్, వలి, పీఎస్ శ్రీకాంత్‌రెడ్డి, మాజీ దేవస్థాన కమిటీ చైర్మన్ పులి బ్రహ్మారెడ్డి, మాజీ సర్పంచి టీవీ సుబ్బారెడ్డి, నిశంకం హనుమంతరావు, ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షుడు పూనూరి దేవదానం, శింగయ్య, కటంశెట్టి వెంకటేశ్వర్లు, కూసన గురు బ్రహ్మం, విష్ణు, గంగిరెడ్డి పాలెం యలమందారెడ్డి పాల్గొన్నారు. నూతన భవన సముదాయం వద్ద ప్రత్యేక పూజలు చేశారు. ఎమ్మెల్యేకు ముందుగా మేళ తాళాలతో పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. ఆలయ ఈఓ భాస్కర్‌రెడ్డి, నాగులుప్పలపాడు ఈఓ చందోలు సుబ్బారావు, చైర్మన్ కటకంశెట్టి శ్రీనివాసరావు, ఆర్‌ఏ కొట శ్రీనివాసరావులు ఎమ్మెల్యే డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్‌ను, వైఎస్సార్‌సీపీ తాళ్లూరు మండల ఇన్‌చార్జి మద్దిశెట్టి రవీంద్రను, స్థానిక ప్రజా ప్రతినిధులను ఘనంగా సన్మానించారు.

నివాసాలు వేగవంతంగా నిర్మించుకోవాలి



అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మద్దిశెట్టి

దర్శి: జగన్న కాలనీల్లో ఇళ్లు వేగవంతంగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్ సూచించారు. స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో శనివారం హౌసింగ్, రెవెన్యూ శాఖల అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ మాట్లాడుతూ కాలనీలు నిర్మాణాలు ఎంతవరకు జరిగాయి? బిల్లులు సకాలంలో చెల్లిస్తున్నారా లేదా? ఇంకా నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలంటే తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి చర్చించారు. అందుకు రెవెన్యూ అధికారులతో కలిసి పనులు వేగవంతంగా పూర్తయ్యేందుకు ప్రత్యేక ప్రణాళికలు ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించారు. డీటీ రవి శంకర్, హౌసింగ్ అధికారులు పాల్గొన్నారు.

ప్రజల సమస్యలు పరిష్కరిస్తాం



మాట్లాడుతున్న ఎంపీపీ భూలక్ష్మి, కార్పొరేషన్ డైరెక్టర్ తేజోరమ్మ, ఎంపీడీఓ, తహసీల్దార్

తర్లుపాడు: గ్రామ స్థాయిలో ప్రజలందరూ సంతోషంగా ఉండాలన్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తానని సమస్యలను పరిష్కరిస్తానని ఎంపీపీ భూలక్ష్మి రామసుబ్బారెడ్డి చెప్పారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో శనివారం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ఇప్పటికే మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రజా సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించామన్నారు. సర్పంచ్‌లు, ఎంపీటీసీలు వారి దృష్టికి వచ్చిన సమస్యలను తనకు తెలపాలని కోరారు. ఎంపీడీవో నరసింహులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి అమలు చేస్తున్న వివిధ పథకాలకు సంబంధించి ఇప్పటి వరకు లబ్ధిదారులకు రూ.14,52,48,500 అందించినట్లు తెలిపారు. వెలుగు ఏపీఎం పిచ్చయ్య మాట్లాడుతూ ఆసరా పథకం కింద లబ్ధిదారులకు నగదు జమవుతుందని చెప్పారు. జగనన్న కాలనీల్లో ఇంటి నిర్మాణం చేపట్టిన వారికి బ్యాంక్‌ల ద్వారా రూ.35 వేల ఆర్థిక సహాయం అందిస్తారన్నారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ జ్యోతి సృజన మాట్లాడుతూ జల్‌జీవన్ మిషన్ ద్వారా ఇంటింటికీ మంచి నీరు అందించేందుకు ప్రతిపాదనలు పంపామని చెప్పారు. తహసీల్దార్ వరకుమార్ మాట్లాడుతూ రెవెన్యూ సమస్యలేమైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. ఎంఈఓ సుజాత మాట్లాడుతూ మండలంలోని అన్ని పాఠశాలలో విద్యార్థులకు రాగిజావ అందిస్తున్నామని త్వరలో జరగబోయే పదో తరగతి పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేస్తున్నామని చెప్పారు. ఏఓ చంద్రశేఖర్ వ్యవసాయ పథకాలను వివరించారు. కార్యక్రమంలో వివిధ గ్రామాల పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ మురారి తేజోరమ్మ, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

గ్లోబల్ వార్మింగ్‌పై అప్రమత్తంగా ఉండాలి

మార్కాపురం టౌన్: గ్లోబల్ వార్మింగ్‌పై అందరూ అప్రమత్తంగా ఉండాలని ఏపీ ఎన్‌జీసీ డైరెక్టర్ పీ స్రవంతి అన్నారు. మార్చి నెల చివరి శనివారాన్ని ఏటా ఎర్త్ అవర్‌గా జరుపుతారు. శనివారం స్థానిక జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో జిల్లా కోఆర్డినేటర్ సజీవరాజు ఆధ్వర్యంలో పాఠశాలలో మొక్క నాటారు. మార్చి 22న ప్రపంచ అటవీ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఆన్‌లైన్ క్విజ్ చిత్రలేఖనం పోటీల్లో గెలుపొందిన మైఖేల్, రాహుల్, సందీప్‌కుమార్, గణేష్, రంగశివనాయుడు, ధనుష్, నమ్రతలకు స్రవంతి బహుమతులు అందించారు.

విద్యుత్ సరఫరాకు అంతరాయం

బేస్తవారిపేట: మోక్షగుండం జగనన్న కాలనీలో 33 కేవీ విద్యుత్ లైన్ మార్పు కారణంగా సబ్‌స్టేషన్ పరిధిలో ఆదివారం విద్యుత్ సరఫరా ఉండదని విద్యుత్ శాఖ ఏఈ ఐఎస్ రావు తెలిపారు. మోక్షగుండం, పెంచికలపాడు, పందిళ్లపల్లె, పూసలపాడు గ్రామాల్లో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ ఉండదన్నారు.

నేడు దివ్యాంగులకు బస్‌పాస్‌ల మేళా

పొదిలి: స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో ఆదివారం దివ్యాంగుల బస్‌పాస్‌ల కోసం ప్రత్యేక మేళా నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజర్ సుందరరావు తెలిపారు. మూడు సంవత్సరాల పాటు పనిచేసే ఈ పాస్‌లను ఉదయం 10 నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఇస్తారని చెప్పారు. ఆధార్‌కార్డు, సదరన్ సర్టిఫికెట్, పాస్‌పోర్ట్ ఫొటో, రూ.100ల నగదు తీసుకుని రావాలని, అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని సుందరరావు కోరారు.

పరిమితికి మించి ప్రయాణిస్తే కేసులు

మార్కాపురం: ఆటో డ్రైవర్లు పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకుంటే కేసు నమోదు చేసి జైలు పంపుతామని సీఐ భీమా నాయక్ హెచ్చరించారు. శనివారం ఆయన పట్టణ శివారులోని జాతీయ రహదారిపై వాహనాల తనిఖీ చేపట్టారు.

విద్య, వైద్య రంగాలకు ప్రభుత్వం ప్రాధాన్యం

- ఎమ్మెల్యే డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్



అల్ట్రా స్కాన్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ మద్దిశెట్టి

తూర్పుగంగవరం (తాళ్లూరు): విద్య, వైద్య రంగాలకు వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని ఎమ్మెల్యే డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్ అన్నారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం ఆయన తనిఖీ చేశారు. వైద్యశాలకు ప్రభుత్వం అందించిన రూ. 4 లక్షల విలువైన ఆల్ట్రా సౌండ్ స్కాన్ పరికరాన్ని ఆయన ప్రారంభించారు. వైద్యశాలలో అందిస్తున్న సేవలను వైద్యాధికారి బి.రత్నం ఎమ్మెల్యేకు వివరించారు. మరింత మెరుగ్గా సేవలు అందించి ప్రజల మన్ననలు పొందాలని సూచించారు. వైద్యులకు శిక్షణ పొందిన అనంతరం వైద్య సేవలు అందిస్తామని వైద్యాధికారి ఎమ్మెల్యేకు వివరించారు. వైఎస్సార్ సీపీ తాళ్లూరు మండల ఇన్‌చార్జి మద్దిశెట్టి రవీంద్ర, హెచ్‌సీసీ చైర్మన్, ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, జెడ్పీటీసీ మారం వెంకటరెడ్డి, వైస్ ఎంపీపీలు ఇడమకంటి వెంకటేశ్వరరెడ్డి, ఎంఎస్పీ నాగార్జునరెడ్డి, కమిటీ మెంబర్లు, సర్పంచి పీఎస్ శ్రీకాంత్‌రెడ్డి, పల్లెబోయిన వెంకటేశ్వర్లు, జెసీఎస్ కన్వీనర్ యాడిక శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

మిల్లెట్స్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే

చిరుధాన్యాలతో రోగాలు దూరం అవుతాయని ఎమ్మెల్యే డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్ అన్నారు. అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరం సందర్భంగా చిరుధాన్యాల ప్రాముఖ్యతను వివరిస్తూ వ్యవసాయాధికారి ప్రసాదరావు అధ్వర్యంలో చేపట్టిన ప్రదర్శనను ఆయన ప్రారంభించి మిల్లెట్స్ పంపిణీ చేశారు.

వైఎస్సార్ యంత్ర సేవా పథకాలు వినియోగించుకోవాలి



కొబ్బరికాయ కొడుతున్న ఎంపీపీ ఉష

దొనకొండ: గ్రామాల్లోని రైతులు వైఎస్సార్ యంత్ర సేవా పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ బొరిగొర్ల ఉషామురళి కోరారు. స్థానిక ఆర్‌బీకే కేంద్రంలో వైఎస్సార్ యంత్ర సేవా పథకంలో భాగంగా చందవరం రైతు భరోసా కేంద్రానికి చెందిన వైష్ణవి రైతు మిత్ర గ్రూపునకు రూ.10.82 లక్షల విలువైన ట్రాక్టర్, ట్రక్కు, 9 చెక్కల గొర్రు, గుంటక బ్లేడు, రోటావేటర్‌ను ఎంపీపీ ఉషామురళి శనివారం గ్రూపు సభ్యులకు అందజేశారు. ఎంపీపీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగనన్న రైతులకు అవసరమైన యంత్ర పరికరాలను గ్రామాల్లోని ఆర్‌బీకేల్లో అందుబాటులో ఉండేలా చేస్తున్నారని, దేశంలో ఎక్కడా లేని విధంగా పంచాయతీల్లో ఆర్‌బీకేలు ఏర్పరిచి విత్తు నుంచి విక్రయం దాకా అవసరమైన యంత్ర పరికరాలు స్వల్ప అద్దెలకు అందజేస్తున్నారని పేర్కొన్నారు. వ్యవసాయాధికారి ఎస్.లక్ష్మీనారాయణ మాట్లాడుతూ గత సంవత్సరం మండలంలో 11 రైతు మిత్ర గ్రూపులకు ట్రాక్టర్లు, వ్యవసాయ పరికరాలు సరఫరా చేశారని వివరించారు. ఈ ఏడాది 3 గ్రూపులకు 40 శాతం సబ్సిడీపై యంత్ర పరికరాలు అందజేస్తున్నట్లు చెప్పారు. కొచ్చెర్లకోట, దొనకొండ 2 రైతు భరోసా కేంద్రాల గ్రూపుల సభ్యులు ముందుకొస్తే వారికి కూడా వ్యవసాయ పరికరాలు అందజేస్తామన్నారు. మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ గుమ్మా వెంకటేశ్వర్లు, ఏఎంసీ డైరెక్టర్ దేశిరెడ్డి లక్ష్మమ్మ కోటిరెడ్డి, దగ్గుల వెంకటేశ్వరరెడ్డి, కురిచేడు పీడీసీసీ బ్యాంక్ మేనేజర్ శ్రీనివాసరావు, ఆర్‌బీకే వ్యవసాయ సహాయకులు సురేంద్రగౌడ్, రవితేజ, బాబు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలు వినియోగించుకోవాలి



మాట్లాడుతున్న ఎంపీపీ కోట్ల, అధికారులు

త్రిపురాంతకం: ప్రభుత్వం అందిస్తున్న పథకాలు సద్వినియోగం చేసుకుని ప్రజలంతా అభ్యున్నతి సాధించాలని ఎంపీపీ కోట్ల సుబ్బారెడ్డి పేర్కొన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం జరిగిన సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అర్హులకు పథకాలు పారదర్శకంగా అందిస్తోందని వివరించారు. వేసవిలో నీటి ఎద్దడి లేకుండా గ్రామాల్లో చర్యలు తీసుకోవాలన్నారు. అధికారులు అందుబాటులో ఉండాలని, ప్రజలకు సకాలంలో ప్రభుత్వ సేవలు అందించాలన్నారు. అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే తగిన చర్యలు తప్పవని హెచ్చరించారు. స్థానికంగా జరుగుతున్న అభివృద్ధి పనులు, జాతీయ ఉపాధి హామీ పనులు తెలియజేయడం లేదని, అధికారులు ప్రజాప్రతినిధులకు వివరించాలని ఎంపీటీసీ ఆళ్ల ఆంజనేయరెడ్డి సూచించారు. గ్రామాల్లో చేపట్టే అభివృద్ధి పనులు ప్రజాప్రతినిధులకు తెలియజేయాలని ఎంపీపీ సుబ్బారెడ్డి పేర్కొన్నారు. సమావేశంలో తహసీల్దార్ వి.కిరణ్, ఎంపీడీఓ మరియదాస్, ఎంఈఓ కె.తులసిమల్లికార్జున నాయక్, ఉపాధ్యక్షురాలు రిబకమ్మ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.